94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 33, పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 7 - ఆదివారం 13 మే, 2018

వివరాలు2లో...



కళతప్పిన 'సోలార్'

వివరాలు3లో...



మీమీద నమ్మకం పెంచుకోండి

వివరాలు4లో...



కర్ణాటక ఎన్నికల తుదిపోరు

వివరాలు4లో...



చదువు వ్యవసాయం వృద్ధి చెందాలి



# బాబోయ్ పిడుగులు

- అన్నదాత ఆక్రందన
- ఇస్రో 'వజ్ర'యాప్ ఉపయోగం అంతంత మాత్రమే

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రైతులపై ప్రభుత్వాలేకాదు.. ప్రకృతికూడా ప్రకోపిస్తోంది. అందుకే చేతికందిన పంట నోటికి రాకుండా పోతోంది. ఆరుగాలం పడ్డ శ్రమకు ఫలితం తగ్గడంలేదు. వాతావరణంలో సంభవించిన పెనుమార్పులతో అప్పటివరకు భానుడు ప్రచండ వేడిని ప్రసరిస్తూ, వెనువెంటనే మబ్బులు, చిమ్మచీకట్లు, ఆపై పెనుగాలులు, దీంతో పదుల వయస్సు కలిగిన చెట్లు వేర్లతో సహా బయటికి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆరబెట్టిన ఎండు మిర్చి, ధాన్యం కళ్లముందే కొట్టుకుపోతున్నా ఏమీ చేయలేని స్థితి.. అరటి, చెరకు ఉన్నపాటున విరిగి నేలపై పడటంతో అన్నదాత హృదయ ఆక్రందన వర్ణించ వీలుగావడం లేదు. అసలే అంతంతమాత్రంగా ఉన్న ఈఏడాది మామిడికాపు ఈ ఈదురుగాలులకు నేలపాలైంది.

నిమిలో క్యుంబస్‌తో ఏర్పడిన మేఘాలు ఒకదానికి ఒకటి రాసుకోవడంతో ఉరుములు, వాటిలో విద్యుత్ శక్తి ప్రసారం కావడంతో మెరుపులు వచ్చి పెద్దమొత్తంలో విద్యుత్ వాహనం జరిగి పిడుగులు పడుతున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

తెలుగురాష్ట్రాల్లో పిడుగుపాటుకు మృతి చెందుతున్నవారి సంఖ్య కలవరపెడుతోంది. గత కొద్ది సంవత్సరాలుగా ఉత్తర కోస్తాతీరమైన విశాఖ, విజయనగరాల్లో పిడుగులు ఎక్కువ పడుతున్నాయి. ఇస్రో తయారుచేసిన వజ్రపథ్ యాప్‌తో ఏపీ ప్రభుత్వం ప్రజలను పిడుగుపాటు ప్రాంతాలపై హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ప్రయోజనం ఉండటం లేదు. ఏప్రిల్ 24న 13 గంటల్లో 36, 749 పిడుగుల ఏపీలో పడగా, తొమ్మిదేళ్ల బాలికతో సహా 9 మంది మృతి చెందారు. 2015లో 10,510 మంది ప్రకృతి విపత్తుల్లో మరణించగా, దానిలో 25.1 శాతం (2,641 మంది) పిడుగుపాటుకు, 18. 2 శాతం మంది (1,908 మంది ) వడదెబ్బకు, మరో 10.9 శాతం మంది ( 1,149 మంది తీవ్ర చలితో మృతి చెందారని నేషనల్ క్రైం రికార్డ్సు బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) సమాచారం తెలిపింది. ఈ నివేదిక ప్రకారం దేశంలో ప్రతి ఏడాది 2,000 మంది పిడుగుల పడి చనిపోతున్నారని, గత కొద్ది కాలం నుంచి ప్రతి ఏడాది 60 నుంచి 70 మంది ఆంధ్రప్రదేశ్‌లో పిడుగులకు బలవుతున్నారన్నారు. దీనిలో ఎక్కువ మంది ఉత్తర కోస్తాకు చెందినవారే ఉంటున్నారని నివేదిక ప్రస్ఫుటం చేసింది.

### సీమ, ఉత్తరాంధ్రకు ముప్పు

ఈ నెల 5 నుంచి 8 వరకు 9 రాష్ట్రాలకు భారీ వర్షాల ముప్పు పొంచి ఉందని భారతీయ వాతావరణశాఖ (ఐఎండీ) హెచ్చరించింది. జమ్మూకశ్మీరు, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, ఝార్ఖండ్, తూర్పు రాజస్థాన్, విదర్భ, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, ఉత్తరాంధ్ర, దక్షిణకర్ణాటక, తమిళనాడు, కేరళలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. నాగాలాండ్, మణిపుర్, త్రిపుర, దక్షిణ కర్ణాటకలో కుంభవృష్టి కురిసే అవకాశాలు చాలా ఎక్కువని హెచ్చరించింది. రాజస్థాన్‌కు గాలిదుమారం ముప్పు ఈ నెల8వరకు ఉందని పేర్కొంది.

ఆంధ్రాయూనివర్సిటీ వాతావరణ, సముద్ర శాఖ మాజీ అధిపతి భాను కుమార్ మాట్లాడుతూ దేశంలోని కొండప్రాంతాల తర్వాత ఏపీ, తెలంగాణలు రెండో స్థానంలో ఉన్నాయన్నారు. అయితే

- మిగతా 2 లో

## ఆర్టీసీ ఛైర్మన్‌గా వర్ల రామయ్య ప్రమాణ స్వీకారం




ఆర్టీసీ ఛైర్మన్‌గా విజయవాడలో బాధ్యతలు స్వీకరిస్తున్న వర్ల రామయ్య


**రాజధాని ప్రతినిధి, అమరాతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) నూతన ఛైర్మన్‌గా వర్ల రామయ్య బాధ్యతలు చేపట్టారు. రవాణా శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. విజయవాడలోని ఆర్టీసీ హౌస్ ప్రాంగణంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు యనమల రామకృష్ణుడు, దేవినేని ఉమామ హేశ్వరరావు, ప్రత్తిపాటి పుల్లారావు, నక్కా ఆనందబాబు, కొల్లు రవీంద్ర, సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి, సీహెచ్ అయ్యన్న పాత్రుడు తదితరులు హాజరయ్యారు. "చేసే పనిని చేప్పే వ్యక్తిని కాను... అనుకున్నది చేసి చూపిస్తా. గతంలో పోలీసు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి నప్పుడు ఆర్టీసీ కార్మికుల తరపున పోరాడా. నష్టాల్లో ఉన్న సంస్థను లాభాల బాట పట్టించేందుకు అందరూ కలిసి రావాలి. కార్మికులు ఏ సమస్య ఉన్నా నేరుగా నన్ను కలవవొచ్చు" అని వర్లరామయ్య అన్నారు. విజయవాడ ఆర్ధీసీ జోనల్ ఛైర్మన్‌గా నియమితులైన మెంటె పార్థసారథి కూడా ప్రమాణస్వీకారం చేశారు.

## ఉద్యోగాల కల్పనకే పరిశ్రమల ఏర్పాటు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్



**రాజధాని వార్తలు, అమరావతి :** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ముఖ్యోద్దేశం ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ తెలిపారు. పరిశ్రమల ఏర్పాటులో నిర్లక్ష్యం చూపొద్దు, భూముల కేటాయింపు, ఇతర అనుమతుల మంజూరులో త్వరితగతంగా నిర్ణయాలు తీసుకోవాలని ఆయాజిల్లాల కలెక్టర్లకు సీఎస్ ఆదేశించారు. సచివాలయంలో నూతన కార్యాలయంలో పారిశ్రామిక రంగం ప్రగతిపై గురువారం సమీక్షా సమావేశంతో పాటు వీడియాకాన్ఫరెన్స్‌ను ఆయన నిర్వహించారు. ముందుగా రాష్ట్రంలో పారిశ్రామికప్రగతిపై పవర్ పాయింట్‌ప్రజెంటేషన్‌ద్వారా సీఎస్‌కు రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి ఆరోఖ్య రాజ్ వివరించారు. విశాఖ-చెన్నైకారిడార్ పనుల పురోగతితో పాటు మొదటిదశ పనుల తీరును సీఎస్ అడిగి తెలుసుకున్నారు. రెండోదశ పనులు కూడా తర్వగా చేపట్టాలు ఆయన ఆదేశించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు ముఖ్యోద్దేశం ఆర్థిక లబ్ధేకాదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగా కల్పించాలనేది ప్రభుత్వఉద్దేశము, దీకోసమే పరిశ్రమల ఏర్పాటుకుప్రభుత్వం పెద్దఎత్తున రాయితీలు అందజేస్తుందని సీఎస్ తెలిపారు. కేవలం పరిశ్రమలకు రాయితీలు అందజేయడంతోనే సరిపెట్టుకోవొద్దన్నారు. వాటి ఏర్పాటు, ఎంతమందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నారనే విషయాలపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా పరిశ్రమల ఏర్పాటు కోసం త్వరితగతంగా అనుమతులివ్వాలు, నిర్దేశించిన గడువులోగా భూములు కేటాయించాలు వీడియో కాన్ఫకాన్ఫరెన్స్‌లో ఆయా జిల్లాల కలెక్టర్లకు రాష్ట్రప్రభుత్వప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ ఆదేశించారు. పరిశ్రమలు త్వరగా ఏర్పడి, ఉద్యోగాలు లభించినప్పుడు భూములిచ్చిన ప్రజలు సంతృప్తి చెందుతారన్నారు. పరిశ్రమల ప్రగతిపైప్రతి నెలా కలెక్టర్లతో సమావేశాలు నిర్వహించాలు రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శిని ఆదేశించారు. రోడ్డు కనెక్టవిటీపై తీసుకుంటున్న చర్యలను సీఎస్ కు రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయాజిల్లాల కలెక్టర్లు రాష్ట్రజలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్.టి.జి సీఈవో ఎ.బాబు తదితరులు పాల్గొన్నారు.



## వేట నిషేధంతో వలసలు

- కూలీలుగా మారుతున్న మత్స్యకారులు
- ఏడాదిగా అందని నష్టపరిహారం

**రాజధాని ప్రతినిధి, గుంటూరు :** చేపల వేటపై ప్రభుత్వం నిషేధం విధించడంతో మత్స్యకారులు వలసల బాట పట్టారు. ఏప్రిల్ 21 నుంచి జూన్ 14 వరకు చేపల ప్రత్యుత్పత్తి కాలం కావడంతో ప్రభుత్వం చేపట్టిన వేటపై నిషేధం అమలు చేస్తోంది. దీంతో కుటుంబ పోషణ కోసం ఇతర రాష్ట్రాల్లోని చేపల, రొయ్యల చెరువుల్లో పనులకు వెళుతున్నారు. గుంటూరు

- మిగతా 3 లో




# ఈ ఏడాది మామిడి తినలేం...



## ఆకాశంలో పండ్ల ధరలు

**రాజధాని ప్రతినిధి, అమరావతి/ నూజివీడు :** పండ్లలో రారాజు మామిడి. అయితే ఈ ఏడాది పేద, మధ్య తరగతి ప్రజలు మామిడి పండ్లు కొనలేని, తినలేని పరిస్థితి నెలకొంది. మామిడి దిగుబడులు ఆశాజనకంగా లేకపోవటంతో పాటు ఇటీవల ఈదురుగాలులతో కూడిన వర్షానికి ఉన్న కొద్దిపాటి కాయలు నేలరాలాయి. నేలరాలిన కాయలతో ధర లేక రైతులు, మామిడి కాయలు ధరలు ఆశాశానికి అంటటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు.

బంగినపల్లి, రసాలు, తోతోపురి తదితర రకాల ధరలు సామాన్యులకు అందనంత దూరంలో ఉన్నాయి. గత ఏడాది డజను రూ.100 నుండి 150 రూపాయలు ఉండగా ఈ ఏడాది రూ.300 నుండి రూ.400 పైనే ఉండటంతో సామాన్య ప్రజలకు మామిడికాయలు తినే యోగం లేకుండా పోయింది. రూ.100కు నాలుగు మామిడి కాయలు చొప్పున విక్రయిస్తున్నారు. నందిగామ పట్టణంలోని పాత కూరగాయల మార్కెట్, మెయిన్‌బజారుల్లో వ్యాపారులు గంపల్లో పెట్టి మామిడి కాయలు విక్రయిస్తున్నారు. ఒక్కొక్క మామిడి కాయ రూ.25 నుండి రూ.40 చొప్పున అమ్మతున్నారు. ఈ ఏడాది మామిడి పూత, పిందె తక్కువగా రావటం వల్ల మామిడి కాయలకు మరింత గిరాకీ పెరిగింది. ఆరుగాలం పండించిన రైతుకు కనీస గిట్టుబాటు ధర లభించటం లేదు. దళారులు మాత్రం అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

### వెల వెలబోతున్న మామిడి మార్కెట్

పసందైన మామిడి క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఒకటి కాదు రెండు కాదు దశాబ్ధకాలంగా మామిడి దిగుబడి తీరు చూస్తే మరో నాలుగైదేళ్లలో మామిడి కాయా... అంటే అదెలా ఉంటుందనే రోజులు వచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం ఉండదు. మామిడిపైనే ఆధారపడి బతుకున్నత రైతులకు సరైన ధర లభించకపోవటంతో ఏటా మామిడి తోటల విస్తీర్ణం తగ్గిపోతోంది. రాష్ట్ర విభజన తర్వాత 13 జిల్లాలో ఏపీలో సుమారు 4.50 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మామిడి తోటలు ఉండగా, ప్రస్తుతం అది 3.36 లక్షల హెక్టార్లకు తగ్గిపోయింది. అనేక సంవత్సరాల క్రితం వేసవి మామిడి చెట్లు పెద్దవికావటం, కాపు సరిగా రాకపోటం, కాపున్నా, ధర లేకపోవటంతో రైతులు తోటలను నరికేస్తున్నారు. ఇదిలావుండగా, ఈ ఏడాది రాష్ట్రంలో మామిడి కాపు అంతంత మాత్రంగానే ఉండటంతో ఆసియాలోనే పెద్దదైన నున్న(విజయవాడ) మామిడి మార్కెట్ బోసిపోతోంది. ఒకప్పుడు రోజుకు వెయ్యి టన్నుల నుంచి రెండు వేల టన్నుల మామిడిని ఇతర రాష్ట్రాలకు మార్కెట్‌లోని వ్యాపారులు, నేడు రోజుకు వంద టన్నులను కూడా ఎగుమతి చేయలేనిస్థితిలో ఉన్నారు. రైతుల నుంచి పెద్దగా మామిడికాయలు మార్కెట్‌కు రావటం లేదు. ఈ సంవత్సరం నెల రోజుల ఆలస్యంగా నున్న మామిడి మార్కెట్‌లో

- మిగతా 2 లో



## రాజధాని వార్తలు కలం

# బాలికలపై దాష్టికాలు

ఆసేతు హిమాచలం నుంచి కన్యాకుమారివరకు బాలికలు, మహిళలపై దాష్టికాలు మునుపెన్నడూ లేని విధంగా కొనసాగుతున్నాయి. ఇందుకు ప్రధానకారణం ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులే అని చెప్పక తప్పదు. ఒక ఘటన జరగంగానే నిందితులపై చర్యలు తీసుకొని కఠినంగా వ్యవహరిస్తే దేశంలో మరొక చోట ఈ తరహా ఉన్మాద క్రియలు చోటు చేసుకోవు.. ఇలాంటి ఘటనలకు ప్రజాప్రతినిధులు మద్దతు తెలపడం, మతం రంగు పులమడం, ఇంకా రాజకీయాలు చేయడం, బాధితులపైనే నేరం మోపే ప్రయత్నాలు చేస్తూ వారినే బలిచేయడం, వంటి ఘటనలతో దేశంలో శాంతిభద్రతలు పూర్తిగా నశించిపోయే ప్రమాదం ఉందని గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోంది. కథువా, ఉన్నావ్ సంఘటనలు దేశాన్ని కుదిపేతే, గుంటూరులోని దాచేపల్లి ఘటన రాష్ట్రాన్ని కలవరపరిచింది. ఎంతో నమ్మకమైన వ్యక్తి రోజూ తాతా అని పిలిచే వ్యక్తే ఇలా చేస్తే తల్లిదండ్రులు ఎవరిని నమ్మాలి.. ఆడపిల్లలకు రక్షణ ఎలా అని సామాజిక శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. వాస్తవానికి విజయవాడలో ఒకప్పుడు ఫ్యాక్షన్ కక్షలు, హత్యలు ఉండగా, గుంటూరులో మాత్రం నేరాలు, ఘోరాలు ఎక్కువగా ఉండేవి. అవిప్పుడు మహిళలు, పిల్లలపై దాష్టికాలుగా మారాయి. జిల్లాలో నెలన్నరలో ఏకంగా ఏడు ఘటనలు జరిగాయి. మూడు నెలల్లో జిల్లాలో 20 అత్యాచార ఘటనలు జరిగాయని క్రైంరిపోర్టులు చెబుతున్నాయి. తెనాలిలో పానీపూరీ అమ్మే వ్యక్తి ఇద్దరు మైనర్లపై అత్యాచారం జరిపాడు. బెల్లంకొండలో మూగబాలికపై యువకుడు దారుణంగా అత్యాచారం జరపగా, నాదేండ్లలో మతి స్థిమితం లేని యువతిపై దాష్టికం జరిగింది. కారంపూడి మండలం ఒప్పిచర్ల, చుండూరు, కొల్లూరుల్లో వరుస ఘటనలు జరిగాయి. నిందితులను వెంటనే అరెస్టు చేసి శిక్షను సాధ్యమైనంత తొందరగా అమలు చేస్తే నేరస్తులకు భయం ఉంటుందని మహిళా సంఘం నాయకులు చెబుతున్నారు.

దాచేపల్లిలో అన్నం సుబ్బయ్య అనే వృద్ధుడు తొమ్మిదేళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన ఘటనలో ప్రజలంతా స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి జాతీయ రహదారులు బంద్ చేసి వారి ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. ఈ ఘటన మరువక ముందే పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం తేతలిలో ఐదేళ్ల చిన్నారిపై మైనర్లు అత్యాచారానికి పాల్పడటం ప్రజలను నిశ్చేష్టులను చేసింది. నిందితులు మైనర్లు కావడంతో వారి పేర్లను వెల్లడించలేదని పోలీసులు చెబుతున్నారు. విశాఖపట్నం జిల్లాలోని నవర కొత్తపాలెంలో వివాహితను దుండగులు హత్యచేసి, ఆపై గుర్తుపట్టకుండా తగులబెట్టారు. దీనిపై ఐద్వా ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఒంటరి మహిళలను, బాలికలను దుండగుల లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు చెబుతున్నారు. ఈ నేరాలు, ఘోరాలను విచారించేందుకు ఫాస్టు ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని మహిళా సంఘాల నాయకులు డిమాండు చేస్తున్నారు. ఏది ఏమైనా సంఘంలో అరాచక, పైశాచిక ప్రవృత్తి పెరిగి దాష్టికాలు ఎక్కువయ్యాయి . పేపరు తీస్తే ఇలాంటి వార్తలే చదవవలసి వస్తోంది. మైనర్లపై అత్యాచారానికి పాల్పడిన వారికి ఉరిశిక్ష విధించాలన్న బలమైన వాదనలు వినిపిస్తున్నాయి. వీటిని త్వరగా అమలుచేస్తేనే ఈ అరాచకాలకు తెరపడుతుంది. మీడియా, ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, పోలీసులు, కోర్టులు ఈ ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలతోపాటు, చట్టాలకు మరింత పదును పెట్టాలి.. సమాజంలో మహిళలకు, బాలలకు నిరంతరం రక్షణకల్పించే విధంగా కృషి చేయాలి. బాలలు స్వేచ్ఛగా పెరిగే వాతావరణాన్ని కల్పించడంలో అందరూ కలసి ముందుకు నడవాలి.

## ఘనంగా కారల్ మార్క్స్ జయంతి వేడుకలు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్ర రాజధాని రాయపూడిలో కమ్యూనిస్టు సిద్ధాంత రూపకర్త కారల్ మార్క్స్ 200 జయంతి వేడుకలు సీపీఐ కార్యాలయం వద్ద కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి దేవునిదయ, స్వామి, నాగేశ్వరరావు, చిన్నమీరయ్య, రవి, యలమందయ్య తదితరులు పాల్గొన్నారు .

# కళతప్పిన 'సోలార్'

- ఉత్పత్తిపై 88 శాతం పన్ను
- త్వరలో కేంద్రం అమలు

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** సౌర విద్యుత్ ఉత్పత్తి కళతప్పుతోంది. సోలార్ ప్యానెల్ ఉత్పత్తులపై కేంద్రం 70 శాతం సేఫ్ గార్డు డ్యూటీ (ఎస్‌జీడీ) 18 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీ అమలు చేయనుంది. దీంతో సోలార్ విద్యుత్ వ్యయభరితంగా మారనుంది. ప్రస్తుతం దేశంలో వినియోగించే 80 శాతం సోలార్ ప్యానెళ్లు చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నాము. దిగుమతులను నివారించి దేశపరిశ్రమను ప్రోత్సహిం చేందుకు పన్నులు పెంపును అమలు చేస్తామని కేంద్రం చెబుతోంది. త్వరలో దీనికి సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్రాలతో పంచుకొని వాటి అభిప్రాయాలను తెలుసుకోవాలని కేంద్రం భావిస్తోంది. అయితే రాష్ట్రాలు ఇందుకు వ్యతిరేకించే అవకాశం ఉంది. ప్రస్తుతం సోలార్ విద్యుత్ యూనిట్ 3.15 పైసలు ఉండగా, కొత్తపన్నులతో 4.5 పైసలకు పెరిగి థర్మల్ విద్యుత్ రేటును అందుకోనుంది. ఏపీలోని పారిశ్రామిక వేత్తలు, యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు కేంద్రపై మండి పడుతున్నారు. కృష్ణాజిల్లాకు చెందిన మహిళా పారిశ్రామికవేత్త కొడాలి జాహ్నవి మాట్లాడుతూ కేంద్రం విదేశీ ఉత్పత్తులను తగ్గించాలనుకుంటే ఉత్తత్తి సంస్థలపై విపరీతమైన పన్నులు విధించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే పరిశ్రమలు తమ ఉత్పత్తులను అనేక ప్రభుత్వ శాఖలు కొనుగోలుచేయాలని ఎదురు చూస్తున్నాయని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ చర్యలతో సోలార్ విద్యుత్ రంగం శాశ్వతంగా మూతపడేందుకు దోహదం చేస్తుందన్నారు. అయితే ఈ రంగానికి సంబంధించిన ప్రభుత్వ అధికారి ఒకరు మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలు భయపడనక్కర్లేదని ఇంకా చర్చలు జరుగుతున్నాయన్నారు.



విచక్షణారహితంగా వనరులను వినియోగించుకుంటున్న భారత్ లాంటి దేశాలు ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన పవన, సౌర విద్యుత్ ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉందన్నారు. కోస్తా తీరంలోని కృష్ణాగోదావరి బేసిన్లలో 50 వేల చదరపు కిలోమీటర్లలో హైడ్రోకార్బన్ల వినియోగించుకుంటున్నారని హైడ్రోకార్బన్స్ డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇదే విధంగా వనరులను ధ్వంసం చేస్తే 2030 నాటికి వనరులన్నీ ఖాళీ అయ్యి ప్రత్యామ్నాయాల కోసం అన్వేశించాల్సి వస్తుందని పెట్రోలియం సహజవాయువుల అధికారి ఒకరు హెచ్చరించారు.

**పారీస్ ఒప్పందం అమలకు సహకరించండి**

పారిస్‌లో జరిగిన కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్ ( సీఓపీ) అమలుకు రాష్ట్రాలు సహకరించాలని కేంద్రం కోరుతోంది. ఈ ఒప్పందం ప్రకారం దేశాల అవసరాల్లోని 60 శాతం విద్యుత్ డిమాండును మాత్రమే హైడల్, థర్మల్ ద్వారా పొందాలని, మిగతావాటిని పవన, సోలార్ ద్వారా ఉత్పత్తి పొందాలని తీర్మానించింది. దీంతో కేంద్రం పవన, సోలార్ విద్యుత్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తోంది. పారీస్ ఒప్పందం మేరకు ఖనిజ ఇంధన వినియోగాన్ని తగ్గిస్తూ, వాతావరణంలో కాలుష్యాన్ని నియంత్రించాలని ప్రభుత్వం భావిస్తోందని విద్యుత్ శాఖకు చెందిన సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం తద్వారా వాతావరణంలో కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇందుకోసం అంతర్జాతీయ సంస్థల నుంచి వచ్చే నిధులను ఉపయోగించుకోవాలని భారత ప్రభుత్వం యోచిస్తోందని వివరించారు. పారీస్ ఒప్పందాల మేరకు దేశంలో ప్రత్యామ్నాయ ఇంధన వనరులైన సోలార్ విద్యుత్‌ను గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉందని అందుకోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని అధికారి తెలిపారు. యాంటీ డంపింగ్, సేఫ్ గార్డు డ్యూటీల విషయం మాత్రం ఆ సమావేశంలో చర్చించలేదన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ఆదాయం ఎలా పెంచాలన్నదానిపై దృష్టించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా ఎంతమంది పారిశ్రామిక వేత్తలు పవన, సౌర విభాగాల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి ముందుకొస్తారో వేచి చూడాల్సి ఉందని అధికారి వెల్లడించారు.

# విఐటీ–ఏపిలో ముగిసిన ఉచిత వేసవి శిక్షణా శిబిరం

**పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు**





ఉచిత క్రీడాశిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రం అందిస్తున్న విఐటీ-ఎపి చీఫ్ ఇంజనీర్ రామకృష్ణ

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ప్రభుత్వ స్కూల్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు క్రీడల్లో సరైన శిక్షణ ఇస్తే వారు దేశ పతకాన్ని సగౌరవంగా నిలబెడతారు విఐటీ–ఏపి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్ విశ్వనాధన్ అన్నారు,విఐటీ–ఏపిలో క్రీడా మైదానంలో పదిరోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరం ఉత్సహంగా ముగిసింది, రాజధాని ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నిర్వహించిన ఈ క్యాంప్‌లో పలు క్రీడల్లో వారి నైపుణ్యాలను పెంచుకునే విధంగా ఆయా క్రీడల్లో నిపుణులైన కోచ్‌లను ఏర్పాటు చేసి వారికి నేర్పించామన్నారు. స్వచ్ భారత్‌పై అవగాహన కల్పించామని, ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని విఐటీ–ఏపి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్ విశ్వనాధన్ తెలిపారు. అనంతరం వేసవి శిక్షణా శిబిరంలోపాలోన్న విద్యార్థులకు విఐటీ–ఏపి ఛీఫ్ ఇంజనీర్ రామకృష్ణ ప్రశంసాపత్రాలు అందచేశారు,ఈ కార్యక్రమంలో విఐటీ–ఏపి బోధన, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సుధాకర్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఛలో రాజ్‌భవన్

**హైదరాబాద్ :** టీటీడీ పాలకమండలి ఛైర్మన్ గా పుట్టా సుధాకర్ యాదవ్ పేరు ప్రకటించిన నాటి నుంచే విశ్వ హిందూ పరిషత్ ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. మతమార్పిడిల కోసం ఏర్పాటు చేసే సభలకు ముఖ్య అతిథిగా ఆయన వెళతారని, ఆ సభలకు ఆర్థిక సాయం కూడా చేస్తుంటారని వీహెచ్‌పీ ఆరోపిస్తోంది. తాజాగా ఆయన నియామకాన్ని వ్యతిరేకిస్తూ 'ఛలో రాజ్‌భవన్' కార్యక్రమానికి పిలుపునిచ్చింది. దీంతో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు.

## జగన్ అబద్ధాలకోరు: జలీల్ ఖాన్

**రాజధాని వార్తలు, అమరావతి :** వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ మరోసారి విరుచుకుపడ్డారు. కేవలం జగన్ వల్లే ఏపీకి ప్రత్యేక హోదా రావడం లేదని ఆయన మండిపడ్డారు. జగన్ ఒక అబద్ధాలకోరు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. విజయవాడలో రూ. 70 కోట్లతో హజ్ హౌస్ నిర్మాణం జరగబోతోందని చెప్పారు. ఈనెల 12వ తేదీన ఈ భవనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

# ఈ ఏడాది మామిడి తినలేం...

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపార లావాదేవీలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు 565 టన్నుల మామిడికాయలు మాత్రమే మార్కెట్‌కు రాగా, అహ్మదాబాద్, న్యూఢిల్లీకి సుమారు 500 టన్నుల మామిడికాయలను ఎగుమతి చేశారు. ఈ నెల 12న 60టన్నుల మామిడికాయలు రాగా, 13న 112 టన్నులు, 14న 105 టన్నులు, 15న 30 టన్నులు, 16న 59టన్నులు, 17 న 133టన్నులు కాయలుగా రాగా, 18వ తేదీన కేవలం 64 టన్నుల కాయలనే రైతులు మార్కెట్‌కు తీసుకువచ్చారు. గత ఏడాది ఇదే సమయానికి నున్న మార్కెట్ నుంచి రెండు వేల టన్నుల మామిడిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయగా, 2016లో ఐదు వేల టన్నులను ఎగుమతి చేశారు. ఏటా సగానికి పైగా మామిడి ఎగుమతులు పడిపోతుండటంతో అటు వ్యాపారులు, ఇటు రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇదిలావుండగా, షాపులను ఓపెన్ చేశారు.

**పడిపోతున్న ధరలు**

నున్నలోని మామిడి మార్కెట్‌కు కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరితోపాటు ఖమ్మం జిల్లాల నుంచి రైతులు మామిడికాయలను తీసుకువస్తుంటారు. ఈ ఏడాది మామిడి దిగుబడి



తగ్గిపోవటంతో ఉభయ గోదావరి, ఖమ్మం జిల్లాల నుంచి రైతులు పెద్దగా కాయలను మార్కెట్‌కు తీసుకురావటంలేదు. దీంతో బయ్యర్లు కూడా నున్న మార్కెట్‌కు రావటం లేదు .

**నూజివీడు మామిడి మనుగడ ప్రశ్నార్థకం**

తోటలను నరికేస్తున్న రైతులు

దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన నూజివీడు మామిడి దిగుబడి ప్రశ్నార్థకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఎకరాలలో సాగువుతున్న మామిడి దిగుబడిలో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కొనేళ్ళుగా నెలకొన్న ప్రతికూల వాతావరణ పరిస్థితులు మామిడి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రభుత్వాల విధానాలు, మార్కెట్‌లో వ్యాపారుల మాయాజాలం వెరసి మామిడి రైతును సాగుకు దూరం చేస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మామిడి దిగుబడులు 50 శాతం పైగా తగ్గిపోయాయని రైతులు పేర్కొంటున్నారు. మామిడిలో రారాజుగా పేరొందిన కృష్ణాజిల్లా నూజివీడు మామిడి పరిస్థితి మరింత దిగజారి పోతున్నది. ఒకప్పుడు నూజివీడు ప్రాంతంలో ప్రధాన ఆదాయవనరు మామిడి సాగు. ఈ ఏడాది మిగిలిన ప్రాంతాలతో పోలిస్తే నూజివీడులో మామిడి దిగుబడులు దిగజారిపోయాయి. వర్షాలు లేకపోవడం, వాతావరణ మార్పుల కారణంగా నేటికీ నూజివీడు మామిడి పిందెకట్టు సైజులోనే ఉన్నాయి. ఈ ప్రాంత మామిడి తోటలను కొన్నేళ్ళుగా తెగుళ్ళ పట్టి పీడిస్తున్నాయి. రాతి మంగు, బూడిద తెగులు, ముడ్డిపుచ్చు తదితర చీడ పీడలు పెరిగాయి. నూజివీడులో మామిడి పరిశోధనా స్థానం ఉన్నప్పటికీ అది నామమాత్రమే కావడంతో తమకు ఎలాంటి ప్రయోజనం కానరావడం లేదని రైతులు వాపోతున్నారు. తెగుళ్ళను అరికట్టడం కోసం రైతులకు సూచనలు ఇవ్వడంలో పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తెగుళ్ళ బారిన పడిన మామిడి తోటలను సంరక్షించలేక రైతాంగం వేల ఎకరాల్లో చెట్లను నరికివేస్తూ ఇతర పంటల సాగువైపు దృష్టి సారిస్తున్నారు. నూజివీడు మామిడి కన్నా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలు, తెలంగాణ మామిడి నాణ్యతలో మెరుగ్గా ఉండటంతో ఒకనాడు అంతర్జాతీయంగా ఖ్యాతి గాంచిన నూజివీడు మామిడి అంతరించిపోయే పంటగా మారింది. చరిత్ర కలిగిన నూజివీడు మామిడి కనుమరుగు కాకముందే ప్రభుత్వం మామిడి సంరక్షణకు చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు చేయూతనివ్వాలని సాగుదారులు కోరుతున్నారు.







# బాబోయ్ పిడుగులు



(మొదటిపేజీ తరువాయి)

వడగాడ్పు మృతుల్లో మాత్రం ఈ రెండు రాష్ట్రాలు ముందున్నాయన్నారు. వజ్రపతి యాప్ ఎరుపు, నారింజ, పసుపు రంగుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేస్తోంది. ఎరుపు ప్రమాద భరిత జోన్‌ను సూచిస్తూ 8 కిమీ దూరంలో పిడుగు పడుతుందని, నారింజరంగు 8 నుంచి 15 కిమీ పరిధిలో, పసుపు 15 నుంచి 30 కిమీ దూరంలో పిడుగుపాటు సంభవించవచ్చని తెలుపుతోంది. రానున్న రోజుల్లో ఏ ప్రదేశంలో పిడుగుపాటు పడుతుందనే దానిపై ఖచ్చిత సమాచారం అందుతుందని భానుకుమార్ చెబు తున్నారు. పిడుగుల పడే సమయంలో ఇంట్లో ఉండటమే సురక్షితమని, విద్యుత్ సరఫరాజరిగే చోటు, బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని, మరీ ముఖ్యంగా చెట్లకింద అసలు ఉండరాదని ఆయన హెచ్చరిస్తున్నారు.

**మృతుల్లో రైతులే ఎక్కువ**

దేశం, రాష్ట్రంలో పిడుగుపాటుకు గురైనవారిలో ఎక్కువగా రైతులే ఉంటున్నారు. పొలం పనులు చేస్తుండగా వీరంతా దుర్ఘటనకు గురవుతున్నారు. రాష్ట్రంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ తెలుగు, ఇంగ్లీషుల్లో ప్రజలకు మెసేజ్‌లు పంపి అప్రమత్తం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెవెన్యూ అధికారుల ద్వారా పిడుగుల గురించి సమాచారం ఇచ్చి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపే విధంగా చర్యలు తీసుకుంటోంది. అయితే నమ్మకమైన సమాచారాన్ని పంపడంలో తరచూ విఫలం చెందడంతో ప్రజలు ఈ హెచ్చరికలను ఖాతరు చేయడం లేదని నిపుణులు చెబుతున్నారు. వామపక్ష రైతు నేతల సమాచారం మేరకు పిడుగుపాటులో మృతి చెందిన కుటుంబాలకు నష్ట పరిహారం అందించడంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుంటుంబ పెద్దలను కోల్పోయిన వారికి రూ. 2 నుంచి 5 లక్షల పరిహారం అందాల్సి ఉండగా, దీనికోసం అధికారులకు లంచాలు ఇచ్చుకోవాల్సి వస్తోందని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్త చేస్తున్నాయని ఆపార్టీ నాయకులు తెలిపారు.

# మీమీద నమ్మకం పెంచుకోండి

## అగ్నిమాపక దళాధిపతి తాన్యా




ఎప్పుడు ప్రత్యేకతను కోరుకునేదాన్ని అయితే ఇంతటి మహా అవకాశం వస్తుందని ఎప్పుడూ భావించలేదుని, ఏఏఐ ప్రకటన జీవితాన్ని మార్చివేసింది, ఇప్పుడు ఎంతో సంతోషంగాఉన్నానని చెబుతున్నారు కోల్‌కతాకు చెందిన తాన్యాసన్యాల్.

అతిత్వరలో ఆమె ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మొదటి మహిళా అగ్నిమాపక దళాధికారిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ రంగం అత్యంత కష్టతరమైనది, క్లిష్టమైనది కావడంతో ఇప్పటివరకు పురుషులే పనిచేస్తున్నారు. అయితే పురుషులను మాత్రమే నియమించాలన్న నియమనిబంధనలను అతిక్రమించి ఏఏఐ మహిళలను కూడా ఈ బాధ్యతలు చేపట్టేలా చర్యలు తీసుకుంది.

ప్రస్తుతం న్యూఢిల్లీలో శిక్షణపొందుతున్న ఆమె శిక్షణను ఎంతో ఆస్వాదిస్తున్నానన్నారు. నా సహచరులంతా ఎంతో సహకారం అందిస్తున్నారని, చాలా అదృష్టవంతురాలినని చెప్పుకొచ్చారు. జనవరి 28న ప్రారంభమైన నాలుగునెలల శిక్షణ జూన్ 9తో ముగుస్తుందని వివరించారు. ఆపై ఆమెను ఎయిర్‌పోర్టులో నియామకాలు జరుపుతారు. సవాళ్లతో కూడుకున్న ఈ రంగంలో ఆమె ద్వారా ఎంతోమంది మహిళలు స్ఫూర్తి పొందుతారని, ఇందుకు భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. చిన్నప్పుడు తన అమ్మమ్మ చెబుతున్న కథలను బట్టి మొట్టమొదటి మహిళా ఐపీఎస్ అధికారి కిరణ్‌బేడీని చూసి ఎంతో స్ఫూర్తి పొందానని, తమమీద తమకు నమ్మకం ఉంటే మహిళలు సాధించలేనిది ఏదీ లేదంటారు.. ఈ ఫైర్ బ్రిగేడియర్ అధికారి.

ఆమె

తాన్యా ఎంఎస్సీ బోటనీ చేశారు, భరతనాట్యం, కథక్‌లో అనుభవం ఉంది. ఈ వృత్తిద్వారా ఎదురయ్యే సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. దీనిలో పెనుసవాలు ఏమంటే ఏదైనా ప్రమాదం జరిగితే మెరుపువేగంతో బృందాన్ని నడిపించి విపత్తును అడ్డుకోవాల్సి ఉంటుందన్నారు. భవిష్యత్తులో మరింత మంది మహిళలను ఈ రంగంలోకి ఆకర్షించేలా కృషిచేస్తానన్నారు. ఎప్పుడూ మూస పద్ధతిలో ఆలోచించడానికి ఇష్టపడనని, తన వృత్తి మానవాళికి ఉపయోగపడేలా ఉండబోతోందన్నారు. రానున్న కాలంలో ఏఏఐ మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. దేశంలోని మహిళలకు ఆదర్శంగా నిలిచే ఈ కోల్‌కతా అధికారి 'మీమీద నమ్మకం పెంచుకొండి, ఏ అవకాశాలు మీ తలుపుతడతాయో ఎవ్వరికీ తెలియదు.. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొండ "ని చెబుతున్నారు.

# 'స్వచ్ఛ' పాటిస్తేనే ఉచిత బియ్యం

## కిరణ్‌బేడీ హుకుం



**పుదుచ్చేరి :** కేంద్రపాలిత రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ మరొకసారి వివాదాస్పదంగా వ్యాఖ్యానించారు. పుదుచ్చేరి స్వచ్ఛ అయితే తప్ప వచ్చే నెలాఖరు నుంచి పేదలకు ఇచ్చే ఉచిత బియ్యం పంపిణీ చేయబోమని ఆమె తెల్చిచెప్పారు. బహిరంగ విసర్జనా రహితంగా ఉందని ప్రతిగ్రామం ధృవీ కరణ పత్రం తెచ్చుకుంటేనే ఉచిత బియ్యం అంటూ హుకుం జారీ చేయడంతో ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమె విధానం నియంతృత్య ధోరణికి అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మానవహక్కులను హరిoచి, వారిపై జులుంతో స్వచ్ఛభారత్‌ను అమలు చేయలేరని ఐక్యరాజ్యసమితి పారిశుద్ధ్య నిపుణురాలు లియో హెల్లర్ ప్రకటించిన కొద్దిరోజుల్లో ఈ ప్రకటన చేయడం గమనార్హం. గ్రామీణ నాయకులు ప్రభుత్వం నుంచి వచ్చే ఉపకారాల కోసం చూస్తున్నారు కాని వారి బాధ్యతలు నిర్వహించడంలో ఘోరంగా విఫలం చెందుతున్నారంటూ ఆమె పరిపాలనా అధికారులకు వెల్లడించారు. దుర్గంధ భరిత వాతావరణం గల గ్రామంలో ఆమె శనివారం ఉదయం పర్యటించడంతో ఈ వ్యాఖ్యలు చేశారు.

## జర్నలిస్టులకు ప్రమాద బీమా

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం 2018–19 సంవత్సరానికి జీవోనెంబరు 950 ద్వారా ఉత్తర్వ్యులు జారీ చేసినట్లు జిల్లా పౌరసమాచార పౌర సంబంధాల శాఖ, ఉపసంచాలకులు పి. కమలాకర్ తెలిపారు. ఈ పథకం 2018 మే 2 నుంచి 2019 ఏప్రిల్ 30 వరకు వర్తిస్తుందని, జర్నలిస్టుల ప్రీమియం వాటా రూ. 204 చెల్లించినట్లయితే రూ. 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందన్నారు. వర్కింగ్ జర్నలిస్టులతోపాటు ఎడిటర్/ న్యూస్ కో ఆర్డినేటర్‌లు కూడా అర్హులేనన్నారు. పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను ఒరిజినల్ రషీదుతోపాటు, అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్ కాపీ కార్డులేని వారు సంస్థ పేరు, మొబైల్ నెంబరు నమోదు చేసి ఈనెల 9 లోపు బ్రాడీపేటలోని ఉపసంచాలకులు కార్యాలయంలో అందచేయాలన్నారు.

## కాలమ్

### పరీక్షా ఫలితాలు అప్పుడు..ఇప్పుడు

అప్పుడు...పరీక్ష రిజల్ట్స్ వస్తున్నాయంటే చాలు..
ముందు రోజు రాత్రి నిద్ర వుండేది కాదు.
నిద్రలోనూ భగవంతునికి మొక్కులే!
ఫస్టు క్లాసు అక్కర్లేదు కానీ పేపర్లో నెంబరు వుండేలా చూడమని దేవుడికి పదే పదే అర్జీలు. ఉదయాన్నే లేచి.. పేపరు కోసం సెంటర్లోకి పరుగు
అప్పటికే కిళ్లీ బడ్డీ దగ్గర పేపర్లన్నీ అమ్ముడైపోతే
వీధిలో ఎవరు పేపరు వేయించుకుంటున్నారా అని ఒకటే వెదుకులాట.
ఎలాగోలా ఒక పేపరు సంపాధిస్తే.. పది మంది మిత్రులు పోటీ..
కంగార్లో నెంబరు సరిగ్గా కనిపించకపోవడం..
రెగ్యులర్ నెంబర్లు ఒకవైపు, కంపార్ట్ మెంట్ నెంబర్లు మరో వైపు
వాటిలో మళ్లీ, ఫస్టు, సెకండు, థర్డ్ క్లాస్ లు.
ఫస్టు క్లాసులు అయితే.. రెండుమూడు వరసలే! సెకండ్ మరికొంచెం..థర్డ్ క్లాసయితే... సగం పేజీ.. మొదట ఫస్ట్ క్లాస్ కాలమ్ లో వెదుకులాట.
–ఆశ..
ఫస్టుక్లాసులో నెంబర్ లేకపోయే సరికి మనకు అంత సీను లేదులే అనుకుని
సెకండ్ క్లాస్ ఆపై థర్డ్ క్లాస్ కాలమ్స్ లో నెంబరు వెదుకులాట..
హమ్మయ్య నెంబరు వుంది అనుకోగానే వేయి ఏనుగుల బలం.. కొండంత ఆనందం.. పాస్ అయిన హాల్ టిక్కెట్ నెంబరు వున్న పేపరు భద్రంగా దాచుకోవడం.ఆ తర్వాత, నా ముందు నెంబరు, తర్వాత నెంబరు వుందో లేదో చూడటం.. అదో ఆనందం..
ఇక అక్కడ నుంచి ఎవరెవరు పాసయ్యారు.. ఏ క్లాసులో పాసయ్యారు..
గోల గోల.. రిజల్ట్ చూడటానికి రానివాళ్ల ఇంటికి అంతా గుంపుగా వెళ్లి ఆనందం పంచుకోవడం.. ఫెయిల్ అయిన వాళ్ల ఇళ్లకు ఓదార్పు యాత్ర.
ఈలోగా ఇంటి దగ్గర అమ్మ నాన్న, అన్న తమ్ముడు అంతా వీధిలో మీటింగు మావోడు పాసయ్యాడు అంటే పాసయ్యాడని..
స్వీట్లు..అదే అమ్మచేసిన లడ్డూల పంపకం..
ఇక ఆ రోజంతా .. ఇంట్లో .. వీధిలో మనమే హీరో..

**కట్ చేస్తే..**

ఇప్పుడు... ఆ ఆనందం.. గర్వం.. సంతృప్తి.. ఏవీ..??
ఇప్పుడు ....పరీక్ష పాసైన పిల్లల్లో అవేవీ కనిపించడం లేదు.. ప్రతి ఇంట్లోనూ పాసయినా... ఏడుపే!
అంతా నిర్లిప్తత..
పాసయ్యామా అని కాదు.. ఎన్ని మార్కులొచ్చాయ్.. ఇదీ ప్రశ్న
ఎన్ని మార్కులొచ్చినా.. ఇంకా వస్తే బావుండేది..
సంతృప్తి ఎక్కడా..? ప్చ్..
చిన్న చిన్న ఆనందాలకు పిల్లలు దూరం అవుతున్నారు..
చదివే యంత్రాలవుతున్నారు..
ర్యాంకులను ఇచ్చే ప్రింటర్లు అవుతున్నారు..
విద్యార్థులు మాయం అవుతున్నారు..
మిషన్లులా మిగులుతున్నారు..
ఈ పరిస్థితులు తప్పక మారాలి..

# రాజధాని క్లాసిఫైడ్స్


### నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్: 9440662699

### ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

**పి.యల్.సి.బి డెవలపర్స్**
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : 9440662699

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

### షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

### హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్.టి
డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

### వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.
- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 9493170689


# ఎరువుల వాడకంతో విషమిస్తున్న రైతుల ఆరోగ్యం

**చెన్నై :** వ్యవసాయక ఎరువుల్లోని భారీ లోహాల కారణంగా రైతుల ఆరోగ్యం విషమిస్తోందని ఎయిమ్స్ తాజా నివేదిక వెల్లడించింది. ముఖ్యంగా గ్రామీణరైతుల్లో డయాబెటిస్ 2.02 శాతం పెరగగా ఏడాదికి 1,000 మంది అనారోగ్యానికి గురువుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఆరోగ్యం నిమిత్తం పలు స్క్రీనింగ్ పథకాలను అవలంభిస్తున్నట్లు తెలిపింది. అంటువ్యాధులు గ్రామాల్లో ప్రబలంగా విస్తరిస్తున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయంలో వినియోగించే సింథటిక్ ఎరువులు రైతులను డయాబెటిస్,గుండె వ్యాధులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. నానోసైన్స్, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని వాటర్‌రీసెర్చి యూనిట్ల శాస్త్రవేత్తలు చేపట్టిన అధ్యయనంలో పొలాల్లో వినియోగించే ఎరవుల్లోని సింథటిక్ ఎరువులతో రైతుల తీవ్రంగా గుండెపోటు, సంబంధిత వ్యాధులకు గురువుతున్నారు. సుమారు 82.5 శాతం మంది రైతుల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడిఉన్నారు. వీరిలో ప్రి–డయాబెటిస్, డయాబెటిస్, ఆంథ్రోస్కొలారసిన్ వ్యాధులతో 43.4 శాతం, 16.2 శాతం, 10.3 శాతం గురవుతున్నట్లు ఐఐటి మద్రాసు ప్రొఫెసర్ ప్రదీప్ థలప్పిల్ వెల్లడించారు. ప్రి డయబెటిస్ వ్యాధి గ్రస్థుల్లో బ్లడ్ షుగర్ శాతం అధికంగా ఉండటంతో శరీరం ఇన్సులిన్ ఉత్పత్తిచేయలేని పరిస్థితిలో ఉంటుంది. కార్డియోవాస్కులార్ డిసీజెస్‌తో గుండెకు సరఫరా చేసే రక్తనాళాలు సంకోచానికి గురవుతుండటం ప్రధానమైన ఇబ్బందిగాఉంది. ఈ వ్యాధులన్నీ శరీరబరువు, బీపీ, కొలెస్ట్రాల్ శాతం పై ఆధారపడిఉన్నాయి. యూరిన్‌లో ఆర్సెనిక్, క్రోమియం అల్యూమినియం జింక్ వంటి లోహాలు ఎక్కువశాతం ఉండటంతో డయాబెటిస్ గుండె వ్యాధులు పెరుగుతున్నట్లు తెలుస్తోంది.

# వేట నిషేధంతో వలసలు

(మొదటిపేజీ తరువాయి)



జిల్లా కోస్తాతీరంలోని బాపట్ల, నిజాంపట్నం, రేపల్లె వాసులు పూర్తిగా వేటపై ఆధారపడి ఉండటంతో కర్ణాటక ఇతర రాష్ట్రాల్లోని చేపల చెరువుల్లో పనులు వెతుక్కుంటూ వలసలు పోతున్నారు. మరికొందరు విజయవాడ, గుంటూరు నిర్మాణ పనుల్లో కూలీలుగా, సహాయకులుగా మారుతున్నారు. బాపట్ల, నిజాంపట్నం, రేపల్లెల్లో సుమారు 10 వేల మత్స్యకార కుటుంబాలు నివశిస్తున్నాయి. వీరంతా పశ్చిమ బెంగాల్ నుంచి ఇక్కడి వరకు ఉన్న 21 సెంటర్లలో మరబోట్లు, నాటు పడవలతో వేటకొనసాగిస్తూ, సముద్ర ఉత్పత్తుల సెంటర్ నిజాంపట్నంలో హార్బర్‌లో వీటిని అమ్ముతుంటారు. నిషేధ సమయంలో మత్స్యకార కుటుంబాలకు నెలకు రూ. 2,000 నష్టపరిహారం అందచేస్తోంది. అయితే వీటితో కుటుంబాన్ని నెట్టుకు రావడం చాలా ఇబ్బందిగా ఉందని మత్స్యకారులు సీహెచ్.భాస్కర్, పీ గోవిందు,ఇతరులు చెబుతున్నారు. పుట్టినప్పటి నుంచి ఈ వృత్తితప్ప మరేది తెలియకపోవడం, ఇప్పుడు ఏదో ఒక పని చూసుకోపోతే గడవని పరిస్థితులు తలెత్తడం ఇబ్బందికరంగా మారిందన్నారు. కర్ణాటక రాష్ట్ర ఆధ్వర్యంలోని పెద్దపెద్ద చెరువుల్లో నెలకు రూ. 10 వేలు, రూ.15 వేలకు పనికి వెళ్లిపోయారన్నారు. మరికొందరు విజయవాడ, గుంటూర్లలో కార్మికులుగా పనిచేస్తున్నారని వాపోయారు. గతేడాది దరఖాస్తులు చేసుకున్న మత్స్యకారులకు ఇప్పటివరకు ప్రభుత్వం నష్టపరిహారం అందించలేదని వారు వివరించారు. సముద్రతీర ప్రాంతాల్లోని మత్స్యకారుల సర్వే పూర్తి చేసిన తర్వాత వారి ఎకౌంట్లలో నగదు జమ చేస్తామని ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ ఎంఎస్ సామ్రాజ్యం తెలిపారు. సాంకేతిక కారణాలతో కొంతమందికి గతేడాది నష్టపరిహారం అందలేదని, వారికి ఈ ఏడాది అందచేస్తామని ఆమె స్పష్టం చేశారు.

## వ్యవసాయ ఎగుమతులు తగ్గుముఖం

### అయిదేళ్లలో దాదాపుగా 10శాతం క్షీణత

**న్యూఢిల్లీ :** భారత వ్యవసాయ ఎగుమతులు అంతకంతకు పడిపోతున్నాయి. గడిచిన అయిదు సంవత్సరాలలో మనదేశ వ్యవసాయ ఎగుమతుల్లో దాదాపు 10% క్షీణత నమోదు అయింది. 2013–14లో 43.23 బిలియన్ డాలర్లుగా ఉన్న సాగు ఎగుమతులు 2016–17 నాటికి 33.87 బిలియన్ డాలర్లకు జారుకున్నాయి. 2013–14లో43.23 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ ఎగుమతులు ఆ తరువాత సంవత్సరానికి(2014–15కు) దాదాపు 13 బిలియన్ డాలర్ల మేర కుంగి కేవలం 30 బిలియన్ డాలర్లకే పరిమితం అయ్యాయి. 2015–16లో కాస్త కోలుకొని 2 బిలియన్ డాలర్ల మేర పెరిగి 32 బిలియన్ డాలర్ల స్థాయిని చేరుకున్నాయి. 2016–17 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ ఎగుమతులు 5 బిలియన్ డాలర్ల మేర పెరిగి 38 బిలియన్ డాలర్ల స్థాయిని చేరుకున్నాయి. మొత్తంగా విశ్లేషించి చూస్తే గడిచిన అయిదేండ్లలో వ్యవసాయ ఎగుమతుల్లో దాదాపు 10శాతం క్షీణత నమోదు అయింది. వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు లభ్యత, అంతర్జాతీయ–దేశీయ సప్లరు, డిమాండ్ పరిస్థితులు నాణ్యత వంటి అంశాలపై ఆధారపడి ఉన్నప్పటికీ సర్కారు సాగు విషయంలో పెద్దగా ఆసక్తి కనబరచక పోవడం వల్లే వ్యవసాయ ఎగుమతుల్లో వృద్ధి నమోదు కాలేకపోయిందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. సమగ్రమైన వ్యవసాయ విధాన లోపం వల్లే భారత వ్యవసాయ ఎగుమతులు పడిపోతు న్నట్టుగా వారు చెబుతున్నారు. వ్యవసా యోత్పత్తుల ఎగుమతులు పెరిగా గ్రామీణాప్రాంతాల్లో ఉపాధి అవకాశా లు మెరుగు పడుతాయి. గ్రామీణుల ఆదాయం, కొనుగోలు శక్తి పెరుగుతుంది ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ముందుకు సాగేందుకు వీలుపడుతుంది.

# బ్యాంకు మోసాలపై విజిల్ బ్లోయర్

- ఇంటిగ్రిటీ ఇండెక్సతో నిఘా
- ఏపీ ఏసీబీ పనితీరు భేష్
- సీవీసీ కేవీ చౌదరి వెల్లడి

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** బ్యాంకు మోసాలను గుర్తించేందుకు విజిల్ బ్లోయర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ (సీవీసీ) కేవీ చౌదరి తెలిపారు. బ్యాంకు మోసాలను ముందుగా గుర్తించడంలో కొంచెం వెనుబడి ఉన్నామన్న విషయాన్ని ఆయన అంగీకరించారు. రుణాలు మంజూరు చేయడం, పెట్టుబడులు పెట్టడంలో బ్యాంకులు పాటిస్తున్న విధివిధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. సమాచార సేకరణ, సమాచార మార్పిడి, కేసుల విచారణ తదితర అంశాలపై ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ భవన్‌లోని ఏసీబీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్‌తో కలసి మాట్లాడుతూ ఆయా ప్రాజెక్టుల ఏర్పాటుకు సంబంధించి రుణాలను మంజూరు చేసే క్రమంలో ప్రాజెక్టులపై తగిన అంచనా వేయలేకపోవడం, తగిన ధృవీకరణ పత్రాలు స్వీకరించకపోవడం, నిధుల దుర్వినియోగం, రుణాల ఎగవేతకు పాల్పడి నూతన రుణాలను పొందడం వంటి అంశాలు చాలా గందరగోళంగా ఉన్నాయని తెలిపారు. ఇటువంటి మోసాలను అరికట్టి, బ్యాంకులతోపాటు బీమా సంస్థల్లో నెలకొంటున్న తప్పిదాలను గుర్తించడంలోనూ కాస్త జాప్యం జరుగుతోందన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు ఆయా సంస్థల్లో విజిల్ బ్లోయర్ విధానాన్ని ఏడాది నుంచి అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఉద్యోగులు, సహచరులు చేసే తప్పులను గుర్తించి సీవీసీకి సమాచారం అందచేయాల్సిన బాధ్యత తమదేననే భావన ప్రతి ఒక్కరిలోనూ కలగాలన్నారు. దేశావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వశాఖలు, ప్రభుత్వ సంస్థల పనితీరు, అధికారుల విధుల నిర్వహణ తదితర అంశాలను గుర్తించేందుకు సీవీసీ సమగ్ర పట్టిక (ఇంటిగ్రిటీ ఇండెక్స్)ను రూపొందించి ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ఆయన వివరించారు. మరో 15 రోజుల్లో దీనిని అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, నిధుల వ్యయం, అధికారుల పనితీరుపై సీవీసీ వాచ్‌డాగ్ వలే పనిచేస్తోందన్నారు. ప్రతి సంస్థల్లో జరుగుతున్న కార్యకలాపాలు, ఉద్యోగుల పనితీరు, వివిధ సంస్థల పట్ల ప్రజల్లో ఉన్న అభిప్రాయాలను తెలుసుకోవడమే ఇంటిగ్రిటీ ఇండెక్స్ ప్రధాన ఉద్దేశమన్నారు. లంచగొండులను పట్టుకోవడంతో సరిపెట్టకుండా టెండర్లు, కొనుగోళ్లలో చోటుచేసుకునే లొసుగులను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా ఏపీలో ఏసీబీ పనితీరు చాలా బాగుందని కేవీ చౌదరి కితాబిచ్చారు. వ్యవస్థలో మార్పు తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేస్తోందన్నారు. ఏడాది కాలంగా ఏసీబీ అధికారులు ట్రాప్ కేసులు, ఆస్తుల సీజ్‌లలో గణనీయమైన పురోగతిని సాధించారన్నారు. ఏసీబీ డీజీ ఆర్పీ ఠాకూర్ మాట్లాడుతూ సమాచార మార్పిడితోపాటు శిక్షల శాతం పెంచాలని చౌదరి సూచించారని తెలిపారు. మొదటి దశ పనితీరు బాగుందని చెబుతూ రెండో దశలో సమాజంలో అవినీతిని అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సూచించినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో ఏసీబీ అధికారి శంకబ్రహ్మ బాగ్చీ, డైరెక్టర్లు అబ్రహం లంకన్, హరికుమార్, అదనపు డైరెక్టర్ జగన్నాధరావు పాల్గొన్నారు.

# కర్ణాటక ఎన్నికల తుదిపోరు

**కర్ణాటకాలో ఎన్నికల తుదిపోరు కీలక దశకు చేరుకుంది. ఎలాగైనా దక్షిణాదిన కాలుమోపాలనుకునే బీజేపీకి, సిద్దరామయ్య అడ్డుకట్ట వేస్తున్నారు. మరోవైపు ఈసారి ఎన్నికల్లో విజయం సాధించకపోతే ఉనికిని కోల్పోతామని భయపడుతున్న జనతాదళ్ సెక్యులర్ (జేడీఎస్) తన ఎన్నికల వ్యూహానికి మెరుగులు పెట్టింది. ఈ త్రిముఖ పోటీలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో చూడాలంటే మరో 10 రోజులు ఆగక తప్పదు.**




దేశవ్యాప్తంగా మోడీవేవ్‌కు గండిపడిన నేపథ్యంలో ఎలాగైనా పూర్వ వైభవాన్ని దక్కించుకోవాలని బీజేపీ తహతహలాడుతుండగా, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరామయ్య అమిత్‌షా, మోడీల ఎత్తుగడలను ఎప్పటికప్పుడు అడ్డుకుంటున్నారు. దీనికి తోడు పొరుగురాష్ట్రాలైన తమిళనాడు,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళాలు కూడా బీజేపీ వ్యతిరేకతను ప్రచారం చేస్తున్నాయి. తమిళనాడులో కావేరీజల మేనేజ్ మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలన్న సుప్రీం తీర్పును కూడా బీజేపీ పక్కన పెట్టడానికి కర్ణాటక ఎన్నికలే కారణం అని చెప్పక తప్పదు. ఈ ఓట్ల రాజకీయాలతో తమిళనాడు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేసమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 10 ఏళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తానంటూ మోసం చేయడం ఆరాష్ట్ర ప్రజలను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. టీడీపీ వర్గాలు, ఏపీపీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్‌లు అక్కడి తెలుగు ప్రజల నియోజక వర్గాల్లో బీజేపీకి ఓట్లు వేయొద్దని మరీ ప్రచారం చేస్తున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి బీజేపీ, కాంగ్రెస్‌పార్టీలకు ప్రత్యామ్నాయం ఉండాలని దేశం అంతా కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నారు. అంతేకాకుండా తెలుగు ప్రజలంతా జేడీఎస్‌కు ఓట్లు వేయాలని పిలుపు నిచ్చారు. కేరళాలో కొన్ని చోట్ల ఉప ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కాశ్మీర్‌లోని కథువాలో 8 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం, హత్య ఘటనను దృష్టిలో పెట్టుకున్న ప్రజలు ఇంట్లో చిన్న పిల్లలు ఉన్నారు, మా ఇంటికి ఓట్లు అడగడానికి రాకండని ఏకంగా బోర్డులు పెట్టేశారు. దక్షిణాదిలో బీజేపీ కాలు మోపడం అంత సులభం కానప్పటికీ పరిస్థితిని కరెన్సీనోట్లతో మార్చాలని బీజేపీ భావిస్తోంది.

రాష్ట్రంలో 2,655 మంది తమ భవిష్యత్‌ను పరీక్షించుకుంటున్నారు. వారిలో పురుషులు 2,436 మంది ఉండగా, మహిళలు 219 మంది ఉన్నారు. బీజేపీ 224 , కాంగ్రెస్ 222, జేడీఎస్ 201, బీఎస్పీ 18, మిగతావారు మరో 800 మంది ఉండగా, 1,155 మంది స్వతంత్ర్య అభ్యర్థులుగా బరిలో ఉన్నారు.

### రాహుల్‌కు సవాల్

ఇప్పటికే ఒక్కొక్కరాష్ట్రం బీజేపీ కైవసం చేసుకుంటుంటే దీన్నయినా నిలబెట్టుకోవాలన్న దీక్షతో రాహుల్ ఉన్నారు. అయితే బీజేపీని ఎదుర్కోవడంలో సిద్దరామయ్యే ముందున్నారు. మాంసాహారం తిని దైవదర్శనానికి వెళ్లడం, వందేమాతరం పాటను నిముషం సేపు మాత్రమే పాడటం ఆయనకు చిక్కులు తెచ్చిపెట్టింది. ఇదివరలో కాంగ్రెస్ అంటే ఎస్సీ, ఎస్టీ, ముస్లింలకు పెట్టని కోటగా ఉండేది. అయితే 2014 పార్లమెంటు ఎన్నికల ముందు కాంగ్రెస్ హిందువులను చిన్నచూపు చూస్తోందన్న బీజేపీ విమర్శలను తిప్పికొట్టేందుకు ముస్లింలపై యుద్ధం ప్రకటించడం, ఒవైసీ సోదరులను జైల్లో పెట్టించడంతో మైనార్టీలు కూడా కాంగ్రెస్‌కు దూరం అయ్యారు. నిజానికి ఇందిరా గాంధీ పాలసీని కొనసాగించి ఉంటే ఈ రోజు కాంగ్రెస్ పరిస్థితి మరింత మెరుగ్గా ఉండేది.

### కొరుకుడు పడని సిద్దరామయ్య

రాష్ట్రంలో కాలు పెట్టాలని చూస్తున్న బీజేపీకి సిద్దరామయ్యే పెద్ద ప్రతిబంధకం అయిపోయాడు. బీజేపీ ఏ కామెంట్ చేసినా సెటైర్లు, పంచ్‌లు వేసి తిప్పికొడుతున్నారు. సిద్దరామయ్య ప్రభుత్వంపై బీజేపీ విడుదల చేసిన మూడు ప్రకటనలను ఈసీ, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) రద్దు చేసేవిధంగా చర్యలు తీసుకొని బీజేపీకి చుక్కలు చూపిస్తున్నారు. జనవిరోధి సర్కార్, విఫల సర్కార్, మూరుభాగ్య పేరుతో బీజేపీ మూడు ప్రకటనలు తయారు చేసింది. దీనిలో మొదటిది కాంగ్రెస్ కుల, మత ఆధారంగా ప్రజలను విడదీస్తుందని, రెండో దానిలో రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని, మూడో ప్రకటనలో పథకాలపేరుతో ప్రభుత్వం ప్రజలను దోచుకు తింటుందని ఆరోపిస్తూ ప్రకటనలు రూపొందించారు. అ సత్య ప్రచారాలతో బీజేపీ ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఉగ్రప్ప ఈ ప్రకటనలపై ఈసికి ఫిర్యాదు చేయగా, ఆయన వాదనతో ఏకీభవించిన ఈసీ ప్రజాప్రతినిధుల చట్టం ప్రకారం ప్రకటనపై నిషేధం విధించగా, ఎన్‌సీఎంసీ ప్రసారాల శాఖ ప్రసారాలను నిలుపు చేయాలని ఆదేశించింది. వారం రోజులపాటు ప్రధాని మోడీ కర్ణాటకాలో ప్రచారం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా హంపిలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువైనాయని ప్రకటించగానే సిద్దరామయ్య ఉగ్రుడై బీజేపీ పాలిత ప్రాంతాలు, కాంగ్రెస్‌పాలిత ప్రాంతాలకు ఎంత తేడా ఉందో చర్చించడానికి రావాలని ఆయనకు సవాలు విసిరారు. ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని ప్రధాని విమర్శిస్తే అవినీతితో జైలుకెళ్లి వచ్చిన చరిత్ర ఎవరిదో తెలుసని ఆయనను ముఖ్యమంత్రి అభ్యర్థిగా యడ్యూరప్పను ప్రకటించడంపై ఆయన కడిగిపారేశారు. అంతేకాకుండా అక్రమమైనింగ్‌లో జైలు కెళ్లివచ్చిన గాలిజనార్థన్ రెడ్డి సోదరుడు శేఖర్‌రెడ్డిని, గాలి అనుచరుడు శ్రీరాములును అభ్యర్థులుగా ప్రకటించడంపై ఆయన విరుచుకు పడ్డారు. ఇదిలా ఉండగా, పార్లమెంటులో 15 నిముషాలు సమయం ఇస్తే మీపరిపాలనపై ప్రసంగిస్తానని రాహుల్ కోరగా, 15 నిముషాలు స్క్రిప్టులేకుండా చదువు తెలుస్తుందని మోడీ సవాలు విసిరారు. దీనిపై కాశ్మీరు మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా మాట్లాడుతూ ఖచ్చితంగా రాహుల్ ఈ సవాలును స్వీకరించాలని కాశ్మీర్‌లోని కథువాలో ఎనిమిదేళ్ల అసిఫా ఘటన చిన్న విషయంగా పేర్కొనడంపై ప్రశ్నించాలని ఆయన రాహుల్‌ను కోరారు. ఈ సవాలును రాహుల్ స్వీకరించారు. జనాక్రోష్ ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ మైనార్టీలు, దళితులపై బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు దాడులకు పాల్పడుతున్నాయని నిప్పులు చెరిగారు. రేపిస్టులకు మోడీ అండగా నిలబడుతున్నారని సోనియా ధ్వజమెత్తగా, మోడీ హయాంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని మన్మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు.

### జేడీఎస్‌కు విషమపరీక్ష


ఈసారి ఎన్నికల్లో విజయంసాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయకుంటే పార్టీ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని అందువల్ల గెలిచితీరాలన్న పట్టుదలతో ఉన్న జేడీఎస్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి, ఎంఐఎం, బీఎస్పీలు మద్దతు తెలిపాయి.

అయితే ప్రధానిమోడీ, జేడీఎస్ అధిపతి దేవెగౌడ పరస్పరం పొగడ్తలతో ముంచెత్తుకోవడంతో ఈ రెండు జత కడతానికి సిద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ ఆరోపణలు గుప్పిస్తోంది. పొగుడుకున్నంత మాత్రాన పొత్తుపెట్టుకోబోమని దేవెగౌడ ప్రకటించారు. హంగ్ వస్తుందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయని ఒక వేళ అలాంటిదే జరిగితే బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ అలాంటి పరిస్థితి ఎన్నడూ రాదని ఒకసారి ఆ పనిచేసినందుకే పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడాల్సి వస్తోందని దేవెగౌడ వెల్లడించారు. కుమారస్వామి ఆపని చేసే అవకాశం ఉందా అని అడిగితే అలాంటిది ఎదురైతే అతనిని ఇంటి నుంచి, పార్టీ నుంచి వెలివేస్తామని దేవెగౌడ స్పష్టం చేశారు. ఆ పరిస్థితి తెచుకోనని కుమారస్వామి ప్రకటించడం గమనార్హం.

ఎప్పుడైతే సిద్దరామయ్య లింగాయత్‌లను ప్రత్యేక మైనార్టీ మతంగా గుర్తించారో బీజేపీ వెంటనే తన వ్యూహం మార్చి శ్రీరాములు (46)ను బరిలోకి దించింది. ఆయనపై చాలా క్రిమినల్ కేసులు ఉన్నాయి. అయితే ఆయన చేసే దానధర్మాలు ఆయన్ను రాబిన్‌హుడ్‌గా ప్రజలముందుంచాయి.

ఎన్నికల్లో బాగా ఖర్చుపెట్టగల ఈ నాయకుడు వాల్మీకి నాయక్ కులం నుంచి వచ్చాడు. ఈ కులం రాష్ట్రంలో ఏడుశాతం మంది ఉన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీలను దగ్గర చేసుకోవచ్చనే ఉద్దేశ్యంతోనే బీజేపీ ఆయనను రంగంలోకి దించింది. బీజేపీ అధికారంలోకి వస్తే ఆయనను ఉపముఖ్యమంత్రిగా నియమించే అవకాశం ఉంది. గాలిజనార్థన్ రెడ్డికి బీజేపీకి సంబంధం లేదని చెప్పిన అమిత్‌షా ఆయన వర్గానికి ఏడు సీట్లు ఇవ్వడం గమనార్హం.

### ఓటర్లకు నోట్ల ఎర



ప్రధాన పార్టీల అభ్యర్థులంతా కోటీశ్వరులే కావడంతో ఎన్నికల్లో విపరీతంగా ఖర్చుచేస్తున్నారు. ఓటుకు 2వేల రూపాయలు వెచ్చిస్తున్నారు. అంతేకాకుండా సొంత సర్వేలు నిర్వహించుకొని ఎక్కడ బలహీనంగా ఉన్నామని నివేదికలు వచ్చాయో అక్కడ మరింత డబ్బు వెదజల్లుతున్నారు. ముఖ్యనేతల ఖర్చు రూ. 10 కోట్ల నుంచి రూ. 50 కోట్ల వరకు చేరుకుంటోంది. ప్రతిష్టాత్మక స్థానాల్లో రూ. 100 కోట్లు ఖర్చుచేయడానికి వెనుకాడటం లేదు. ప్రతి నియోజక వర్గంలోనూ ఓటుకు రూ. 2 వేలు ఇవ్వడం మామూలైంది. 50 ఓట్లు వేయించగలరనుకునే వారికి రూ. 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఇస్తున్నారు. నిజాయతీ గల ఉద్యోగులు వారి జీవిత కాలంలో ఇంటిని సమకూర్చుకోవడ చాలా కష్టమైన పని అయితే ఇక్కడ ఈ ఎన్నికల్లో పనిచేసేవారు మాత్రం జీవితంలో స్థిరపడేంత ధనాన్ని సమకూర్చుకుంటున్నారు. చీరలు, వంట సామాగ్రి, ముక్కుపుడకలు తదితర బహుమతులు ఇచ్చి మహిళలను ఆకట్టు కుంటున్నారు. ముఖ్యనేతలకు కార్లు, ద్విచక్రవాహనాలు కొనుగోలు చేసి ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కుల సంఘాల నేతలకు డిమాండు పెరిగింది. జన్‌ధన్ పేరిట మోడీ ప్రవేశపెట్టిన బ్యాంకు ఎకౌంట్లు ఇప్పుడు ఎన్నికల కమిషన్‌కు (ఈసీ)కి బెడదగా మారాయి.

ఇంటింటికీ తిరిగి ఓటుకు నోట్లిచ్చే కాలం చెల్లిపోయింది. దీంతో ఒకరు నేరుగా ఇంటికి వచ్చి, దేవుడిమీద ఒట్టు వేయించుకొని సన్నిహితుల ద్వారా పేటియంల్లో రూ. 1000 వేస్తుంటే తర్వాత గెలిచిన తర్వాత మరో వెయ్యి ఇస్తామని చెబుతున్నారు. ఇంత పెద్దమొత్తంలో నగదు ఆన్‌లైన్లో చేతులు మారుతుంటే పట్టుకోవడం మహా కష్టమని ఎన్నికల సంఘం అధికారి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రత్యక్షంగా బీజేపీ మెజారిటీ సాధించకపోయినా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఎన్ని కుతంత్రాలు అమలు చేయడానికైనా సిద్ధంగా ఉందనడానికి గోవా, మణిపూర్ అసెంబ్లీ ఫలితాలే ఉదాహరణగా నిలుస్తాయి.

– బోస్


# టీమిండియాకు బౌలింగ్ కోచ్ కావాలి

క్రీడలు



**ముంబయి :** 'టీమిండియాకు బౌలింగ్ కోచ్ కావాలి' అని త్వరలో బీసీసీఐ ప్రకటన విడుదల చేయనుంది. కోహ్లీ సేనకు భరత్ అరుణ్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. కదా! మరి ఇదేంటా! అని సందేహిస్తున్నారా?ఇది కూడా టీమిండియాకే కాకపోతే భారత మహిళా క్రికెటర్ల జట్టుకి అంటే మిథాలీ రాజ్ సేనకు అన్నమాట. తాజాగా మహిళా జట్టు మేనేజ్‌మెంట్ సిబ్బంది బీసీసీఐకి బౌలింగ్ కోచ్ కావాలని ప్రతిపాదన పంపింది. 'బీసీసీఐ త్వరలో ప్రకటన విడుదల చేసి దరఖాస్తులు ఆహ్వానించాలని చూస్తోంది' అని ఓ బీసీసీఐ అధికారి తెలిపారు. మహిళా క్రికెటర్ల జట్టుకు తుషార్ అర్థో జట్టుకు ప్రధాన కోచ్‌గా, బిజు జార్జ్ ఫీల్డింగ్ కోచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే.'టీమిండియా తరఫున ఆడిన వారే ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని లేదు. తుషార్‌కు భారత జట్టులో ఆడిన అనుభవం లేదు' అని బీసీసీఐ అధికారి తెలిపారు. మరికొద్ది రోజుల్లో ఆసియా కప్‌లో ఆడే భారత జట్టు బ ృందాన్ని ఎంపిక చేసి ప్రకటిస్తామని ఆయన చెప్పారు. ఇటీవల దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌ల్లో భారత జట్టులో ఫీల్డింగ్ లోపాలు బాగా కనిపించాయి. మిథాలీ సేన భవిష్యత్తులో ఆడే టోర్నీలను దృష్టిలో పెట్టుకుని కూడా బీసీసీఐ ఫీల్డింగ్ కోచ్ ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని భావిస్తోంది.

# 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' రివ్యూ



స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా వక్కంతం వంశీని దర్శకుడిగా పరిచయం చేస్తూ తెరకెక్కించిన సినిమా నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా. ఈ సినిమాలో బన్నీ డిఫరెంట్ మేకోవర్‌లో.. డిఫరెంట్ మేనరిజమ్స్‌తో సోల్జర్ పాత్రలో కనిపించనున్నాడు. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్, సాంగ్స్ సినిమా మీద అంచనాలను భారీగా పెంచేశాయి. మరి ఆ అంచనాలను నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా అందుకుందా.? వరుస విజయాలతో మంచి ఫాంలో ఉన్న బన్నీ మరోసారి తన స్టామినా ప్రూవ్ చేసుకున్నాడా..? ఎన్నో విజయవంతమైన కథలు అందించిన వక్కంతం వంశీ దర్శకుడిగా తొలి ప్రయత్నంలో విజయం సాధించాడా..?

### కథ

సూర్య (అల్లు అర్జున్) కోపాన్ని కంట్రోల్ చేసుకోలేని యువకుడు. తన ఆవేశంతో ప్రతీ ఒకరితో గొడవపడుతూ ఉంటాడు. చిన్నతనంలో ఓ గొడవ కారణంగా ఇంట్లోంచి వెళ్లిపోతాడు. పెద్దయ్యాక సైన్యంలో చేరి అక్కడా తన తీరును మార్చుకోడు. ఈ క్రమంలో ఓ మినిస్టర్ కొడుకుతో గొడవపడటం, తరువాత ఆర్మీ నిర్భందంలో ఉన్న ఓ వ్యక్తిని చంపటంతో ఉన్నతాధికారులు సూర్య మీద చర్యలు తీసుకుంటారు. (సాక్షి రివ్యూస్) తన మీద తనకు కంట్రోల్ లేని వాడు సైన్యంలో పనికిరాడంటూ ఆర్మీ నుంచి సస్పెండ్ చేస్తారు. తిరిగి ఆర్మీలో చేరాలంటే తాను మానసికంగా ఫిట్‌గా ఉన్నట్లు ప్రముఖ సైకాలజిస్ట్ రామకృష్ణం రాజు (అర్జున్) నుంచి సర్టిఫికేట్ తీసుకురావాలని కండిషన్ పెడతారు. ఆ పని మీద వైజాగ్ వచ్చిన సూర్యకు సమస్యలు ఎదురవుతుంటాయి. చల్లాతో గొడవలు పెట్టుకుంటాడు. ఇంతకీ రామక ృష్ణంకు సూర్యకు మధ్య సంబంధం ఏంటి..? సూర్య తన క్యారెక్టర్‌ని వదులుకొని తిరిగి ఆర్మీలో చేరాడా? అన్నదే మిగతా కథ.

### నటీనటులు

అల్లు అర్జున్ గతంలో ఎన్నడూ చేయని ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌లో కనిపించాడు. యాంగ్రీ యంగ్‌మెన్‌గా మంచి నటన కనబరిచాడు. కోపాన్ని కంట్రోల్ చేసుకోలేని యువకుడిగా.. అదే సమయంలో దేశం కోసం ప్రాణమిచ్చే దేశ భక్తుడి షేడ్స్‌లో ఆకట్టుకున్నాడు. రొమాంటిక్ సీన్స్ లోనూ తన మార్క్ చూపించాడు. బన్నీ స్టైలిష్ డాన్స్ మూమెంట్స్ సినిమాకు హైలెట్ గా నిలిచాయి. యాక్షన్ సీన్స్‌లోనూ బన్నీ పడిన కష్టం తెర మీద కనిపించింది. (సాక్షి రివ్యూస్)హీరోయిన్‌గా వర్ష పాత్రలో అనూ ఇమ్మాన్యూల్ ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఉన్నంతలో నటనతో పాటు గ్లామర్‌షోతోనూ అలరించింది. రామకృష్ణంరాజు పాత్రలో నటించిన సీనియర్ నటుడు అర్జున్ సెటిల్డ్ ఫెర్ఫామెన్స్ తో ఆకట్టుకున్నారు. స్టైలిష్‌గా కనిపించిన అర్జున్ తన పాత్రలో ఒదిగిపోయారు. శరత్ కుమార్ తనకు అలవాటైన ఎగ్రెసివ్ రోల్ లో మరోసారి మెప్పించాడు. మరో విలన్ అనూప్ థాకూర్ సింగ్ యాక్షన్ సీన్స్‌లో ఆకట్టుకున్నాడు. ఇతర పాత్రల్లో నదియా, బొమన్ ఇరాని, వెన్నెల కిశోర్, రావూ రమేష్, పోసాని కృష్ణమురళీ, ప్రదీప్ రావత్‌లు తమ పరిధి మేర మెప్పించారు.

# చదువు ↔ వ్యవసాయం వృద్ధి చెందాలి




మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వసంత నాగేశ్వరరావును సన్మానిస్తున్న ప్రిన్సిపల్, టీచర్లు

ఏ దేశ మేగినా, ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భారతిని నిలపరా నీజాతి నిండు గౌరవం అని మహాకవి ఏనాడో చెప్పినట్లు ఏ దేశం వెళ్ళినా ఎక్కడ ఏది తిన్నా అది రైతు పండించే పంటే, వ్యవసాయం ద్వారా లభించేదే ! అని తలంచేవారు, వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని మన సమాజంలో అక్కడక్కడ తటస్థ పడుతుంటారు. జాతికి,జగతికి వ్యవసాయం జీవనాధారం అనేది కాదనలేని సత్యం. వ్యవసాయం మినహా మరో వ్యాపకంలేని గ్రామంలో వసంతనాగేశ్వరరావు జన్మించారు. ఆ గ్రామంలోని వీధి బడిలోనే అఆలు దిద్దుకొన్నారు. భావిజీవితంలో బాటలు కోసం వ్యవసాయ విద్యనే ఎంచుకోన్నారు. అంచెలంచెలుగా ఎదిగి, వ్యవసాయ మంత్రిగా రాష్ట్రానికి సేవలందించారు. అటు తర్వాత కూడా ఆయన ఆ గ్రామాన్ని వదల్లేదు. గ్రామస్తులకు ఆధారమైన వ్యవసాయంపై మక్కువను వీడలేదు. వ్యవసాయంపై ఆధారపడే కుటుంబాల ఆర్థిక పరిస్థితులు ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. ఆ గ్రామంలోని బాల బాలికలకు ఆర్థిక సాయం అందించి, చదువులకు ఆటంకం ఏర్పడకుండా చూడాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో వున్న తల్లిదండ్రులు పిల్లల్ని చదువుమాన్పించి, కూలికి పంపే ఉద్దేశ్యం విడిచిపెట్టాలని ఆయన హితబోధన చేస్తున్నారు. మీ పిల్లలు కూలికెళితే ఎంత వస్తుందో, ఆ మొత్తం నేనిస్తా మీ పిల్లలన్ని బడికి పంపండి. చదువుకొనివ్వండి. వారి జీవితాలకు మంచి బాటలు వేయండని సభా ముఖంగా ఆయన ప్రకటించారు. ఆ వ్యవసాయ మంత్రి, విద్యాదాత వసంత నాగేశ్వరరావు. తర్వాత రాష్ట్ర హోంశాఖ మంత్రిగా, ఆప్కాబ్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం విశ్రాంతజీవితం గడుపుతున్నారు. వ్యవసాయంపై మక్కువ చావలేదు. స్వగ్రామంలోని పిల్లలంతా చదువు కొని సంస్కార వంతులు కావాలనేది ఆయన ఆకాంక్ష. అందుకు కొన్ని ఉదాహరణలు...

ఏప్రిల్ 13వ తేదీ వసంత నాగేశ్వరరావు జన్మస్థలమైన అయతవరం ఎలిమెంటరీ స్కూలు వార్షికోత్సవం జరిగింది. ఈ మాట కొంచెం వింతగా ఉంటుంది. "ఎలిమెంటరి స్కూలు వార్షికోత్సవం ఏమిటి? అని చాలా మంది ప్రశ్నిస్తారు. అదే ఆ గ్రామం ప్రత్యేకత. 1938లో ఆ ఎలిమెంటరీ పాఠశాల మొదలైంది. ఎలిమెంటరీ పాఠశాల ఏర్పాటుయ్యేనాటికి ఆ గ్రామం జనాభా 300కి మించలేదు. వసంత రోశయ్య అనే ఆసామి (నాగేశ్వరరావు గారి తండ్రి) తన గ్రామస్తులు చదువు కోసం ఇతర గ్రామాలకు వెళ్లకుండా వుండటం కోసం పట్టు బట్టి ఆ గ్రామంలో ఎలిమెంటరీ స్కూల్ ఏర్పాటుచేయించారని ఆ గ్రామస్తులు వివరిస్తుంటారు. ఆవిధంగా ఎలిమెంటరీ స్కూల్ మొదలైన గ్రామం ఆశించిన విధంగా అభివృద్ధి చెందలేదు కాని, విద్యావిషయంలో సంతృప్తి కరమైన అభివృద్ధి సాధించగలిగామని ఆ గ్రామస్తులు ముక్త కంఠంతో చెపుతారు. ఇప్పుడు గ్రామంలో హైస్కూలు కూడా ఉంది. 10వ తరగతి వరకు ఆ గ్రామం పిల్లలు ఇతర గ్రామాలకు వెళ్ళాల్సిన అవసరం లేదు.సమీప గ్రామ విద్యార్థులు అయతవరం వచ్చి చదువుకొంటున్నారు. హైస్కూలు ఏర్పాటుకు అవసరమైన స్థలం వసంత నాగేశ్వరరావు ఇచ్చి, అందుకు అవసరమైన భవనాల నిర్మాణానికి గ్రామస్తుల సహకారంతో అవసరమైన నిధులు కూడా సమకూరుస్తున్నారు.

ఏప్రిల్ 13 నాటి ఎలిమెంటరీ పాఠశాల వార్షికోత్సవం తిలకించిన వారికి ఆశ్చర్యం కలిగింది. ఆ ఎలిమెంటరీ స్కూలు 4వ తరగతి చదువుతున్నా సత్యవాణి, ఇంగ్లీషులో అనర్గళంగా ప్రసంగించారు. సభాపతి స్థానంలో వున్న వసంత నాగేశ్వరరావు ఆ విద్యార్థి అయిదువేల రూపాయిల పారితోషకం సభా ముఖ్యంగా అందించారు. ప్రేక్షకుల కరతాళ ధ్వనుల మధ్య, తర్వాత 3వ తరగతి చదువుతున్న అనుష్క కూడా ఇంగ్లీషులోనే ప్రసంగించింది. ఆపాపకు కూడా అయిదువేల రూపాయలు పారితోషకంగా అందించారు. ఎలిమెంటరీ స్కూలు, అది కూడా ప్రభుత్వ పాఠశాలలో 3,4వ తరగతి చదివే వాళ్ళు ఇంగ్లీషులో ప్రసంగించటం గ్రామస్తులను ఆశ్చర్యం కలిగించింది. వేలు, లక్షలు ఫీజులు వసూలు చేసే కాన్వెంటులకు ధీటుగా ఆ స్కూల్లో చదువు నేర్పుతున్న అధ్యాపకులు అభినందనీయులు. అందుకే మీరు ప్రైవేటు స్కూల్‌కు వెళ్ళి మీ తల్లి దండ్రులకు భారం కావద్దు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పైకిరండి అని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అక్కడితో ఆయన ఆగలేదు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతివారికి 3వ తరగతి వరకు 500ల రూపాయలు, ఆపై తరగతులను వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తానని కూడా సభా ముఖంగా చెప్పారు.

విద్యార్థులకు బంగారు, వెండి పతకాలు అందించే సత్‌సంప్రదాయానికి ఆ ఎలిమెంటరీ పాఠశాలలో ప్రారంభించారు. హాజరులో మొదటి స్థానంలో వున్నా విద్యార్థికి బంగారు పతకం, రెండవ స్థానంలో వున్నా విద్యార్థికి వెండి పతకం అందించారు. అలానే ప్రతి సబ్జెక్టులోను మొదటి స్థానం సాధించిన విద్యార్థకి బంగారు పతకం, రెండవ స్థానం మార్కులు పొందిన విద్యార్థికి వెండి పతకాలు అందించారు. ఈ బంగారు వెండి పతకాలు స్కూలు లోని ప్రతి తరగతికి విడివిడిగా బహూకరించి, విద్యార్థుల్లో స్ఫూర్తినింపారు.

అదే విధంగా తల్లిదండ్రుల్లో కూడా స్ఫూర్తిని రగిలించే హామీయిచ్చారు. బడి మాన్పించి మీరు మీ పిల్లలను కూలికి పంపకండి. మీ పిల్లల చదువుకన్నా వారు తెచ్చే కూలి డబ్బులే ముఖ్యమనుకుంటే ఆ కూలి డబ్బులునేనిస్తా తీసుకొండి. పిల్లలను బడికే పంపండి అని ఆహూతులైన తల్లిదండ్రులకు నాగేశ్వరరావు సభా ముఖ్యంగా విజ్ఞప్తి చేశారు. నాది వ్యవసాయ గ్రామం. వ్యవసాయం తప్ప ప్రజలకు మరొకటి తెలియదు. అందువల్ల ఆర్థికంగా ఎదగ లేకపోతున్నారు. నా గ్రామస్తులకు భారం తగ్గించి, వారి పిల్లలకు చదువుపై దృష్టి సారించటం కోసమే ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలు చేపడుతున్నాను అని నాగేశ్వరరావు వివరించారు.

– దాసరి ఆళ్వారస్వామి

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com